క్లుప్తంగా

సంగమేశ్వరుడికి హంస వాహన సేవ



హంసవాహనంపై ఆది దంపతులు

సంగం: త్రివేణి సంగమం ఒడ్డున కొలువైన సంగమేశ్వరస్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా శుక్రవారం అర్ధరాత్రి నుంచి శనివారం తెల్లవారుజాము వరకు ఆది దంపతులు హంస వాహనంపై భక్తులకు దర్శనమిచ్చారు. శుక్రవారం రాత్రి ఆలయంలోని దేవదేవేరులను హంస వాహనంపై ఉంచి భారీ గజమాలలతో విశేషంగా అలంకరించారు. ఆలయ ప్రధాన అర్చకులు టంగుటూరు గోపాలకృష్ణమూర్తి దేవదేవేరులకు ప్రత్యేక పూజలు నిర్వహించి ఆలయ ప్రదక్షిణ అనంతరం గ్రామోత్సవం నిర్వహించారు.

నేత్రపర్వం సీతారాముల కల్యాణం



బిట్రగుంట: బోగోలు మండలం కోవూరుపల్లిలో కొలువైన రామాలయంలో శనివారం సీతారాముల కల్యాణాన్ని వేదపండితులు కనుల పండవగా నిర్వహించారు. శ్రీరామనవమి వేడుకల్లో భాగంగా స్వామివారికి ఉదయం నుంచి ప్రత్యేక అభిషేకాలు, పూజలు చేశారు. విశేష సుగంధ పరిమళ భరితమైన పుష్పాలతో అలంకరించారు. రాత్రి కల్యాణ్యాన్ని శాస్త్రోక్తంగా నిర్వహించారు. కల్యాణ ఉభయకర్తలుగా పెళ్లకూరు మోహనరెడ్డి, శైలజ, పెళ్లకూరు మురళీ ప్రసాద్‌రెడ్డి, నీరజ దంపతులు వ్యవహరించారు.

నేడు ఎమ్మెల్యే మేకపాటి పర్యటన

ఆత్మకూరురూరల్ (మర్రిపాడు): గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా ఆదివారం ఉదయం 10 గంటలకు మండలం గండ్లవేడులో ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి సమీక్ష సమావేశం నిర్వహిస్తారని ఎమ్మెల్యే కార్యాలయం ప్రతినిధులు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. మధ్యాహ్నం 3.30 గంటలకు మర్రిపాడు మండలం పొంగూరు సచివాలయం పరిధిలోని కేతిగుంటలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహిస్తారని తెలిపారు.

శనగల కొనుగోలు కేంద్రం ప్రారంభం

వరికుంటపాడు: స్థానిక సొసైటీ కార్యాయలంలో శనివారం శనగల కొనుగోలు కేంద్రాన్ని మార్క్‌ఫెడ్ జిల్లా మేనేజరు పవన్‌కుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల పరిధిలోని 700 ఎకరాల్ల శనగ సాగు చేశారన్నారు. ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధరకే ఈ కేంద్రంలో శనగలు విక్రయించుకోవచ్చన్నారు.

గృహ నిర్మాణాలు వేగవంతం చేయాలి

ఆత్మకూరురూరల్: మండలానికి మంజూరు చేసిన 599 గృహ నిర్మాణాలను వేగవంతంగా పూర్తి చేయాలని ఎంపీడీఓ శ్రీనివాసులు చెప్పారు. స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో తహసీల్దారు లక్ష్మీ నరసింహం, హౌసింగ్ ఏఈ ఉదయ్‌భాస్కర్‌తో కలిసి పంచాయతీ కార్యదర్శులకు శనివారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఇప్పటి వరకు 316 ఇళ్ల మాత్రమే జియో ట్యాగింగ్ పూర్తి చేశారన్నారు. ఈఓపీఆర్డీ ఉషారాణి, సచివాలయాల ఇంజినీరింగ్ అసిస్టెంట్‌లు పాల్గొన్నారు.

నాడు-నేడు పనులు త్వరితగతిన పూర్తి చేయండి

అనుమసముద్రంపేట: మండలంలో జరుగుతున్న నాడు-నేడు పనులు త్వరగా పూర్తిచేయాలని ఈఈ శ్రీనివాసులు అన్నారు. శనివారం మండలంలోని కస్తూర్బాగాంధీ పాఠశాల, ఎంపీపీఎస్ చందులూరుపాడు, వేల్పులగుంట గ్రామాల్లోని పాఠశాలల్లో జరుగుతున్న నాడు-నేడు పనులను ఆయన పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ పనులు నాణ్యతా ప్రమాణాలకు అనుగుణంగా నిర్మాణం చేపట్టాలని తెలిపారు. వీలైనంత త్వరలో పనులు పూర్తి చేసి ప్రభుత్వానికి అప్పగించాలని కోరారు. ఆయన వెంట కస్తూర్బాగాంధీ పాఠశాల ప్రిన్సిపల్ శ్రీలక్ష్మి ఉన్నారు.

లేగదూడెల ప్రదర్శన

సంగం: మండలం కోలగట్లలో శనివారం లేగదూడెల ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా పశు సంవర్ధక శాఖ సంయుక్త సంచాలకులు బీ మహేశ్వరుడు మాట్లాడుతూ జాతీయ కృత్రిమ గర్భధారణ కార్యక్రమం ద్వారా రైతులు మేలు జాతి పశువుల ఉత్పత్తి కోసం లేగదూడల పెంపకం చేపట్టి ఆదాయ అభివృద్ధితో జీవన ప్రమాణాలు మెరుగు పరుచుకోవచ్చునని సూచించారు. లేగదూడల్లో జాతి లక్షణాలు, పెరుగుదల, పోషణలో పరిశీలించి మేలు దూడులను ఎంపిక చేసి బహుమతులు అందజేశారు.

పేదలకు ఆర్థిక భద్రత కల్పించేలా పథకాలు

- కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి



లబ్ధిదారులకు పథకాల బుక్‌లెట్ అందిస్తున్న ఎమ్మెల్యే ప్రతాప్ కుమార్ రెడ్డి

కావలి: పేదలకు ఆర్థిక భద్రత కల్పించి, వారి జీవన ప్రమాణాలు మెరుగు పరచడమే లక్ష్యంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి దేశంలో ఎక్కడా లేని విధంగా సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారని కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి అన్నారు. పట్టణంలోని మూడో వార్డులో శనివారం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని ఎమ్మెల్యే నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికి వెళ్లి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు. ప్రభుత్వ పథకాల ద్వారా ఆయా కుటుంబాలకు ఇప్పటి వరకు చేకూరిన లబ్ధిని వివరించే బుక్‌లెట్‌లు పంపిణీ చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రంలో వైఎస్సార్‌సీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత పాలనలో పారదర్శకతకు పెద్దపీట వేశారన్నారు. అర్హత కలిగిన ప్రతి పేద కుటుంబానికి సంక్షేమ పథకాలు అందించాలనే లక్ష్యంతో గ్రామాల్లో వలంటీర్లు, సచివాలయ వ్యవస్థను అందుబాటులోకి తీసుకువచ్చినట్లు తెలిపారు. వలంటీర్ల ద్వారా అర్హులైన పేదలను గుర్తించి సచివాలయాల ద్వారా నేరుగా పేదల ముంగిట్లోనే సంక్షేమ పథకాలు అందిస్తున్నట్లు వివరించారు. నవరత్నాల్లో భాగంగా పేదలకు అన్ని వసతులతో కూడిన ఇళ్ల స్థలాలు, పక్కా ఇళ్లు మంజూరు చేస్తున్నట్లు తెలిపారు. లబ్ధిదారుల ఇళ్ల వద్దకే పింఛన్లు, రేషన్ సరుకులతో పాటు ప్రజారోగ్యానికి అధిక ప్రాధాన్యమిస్తూ నూతనంగా ప్రారంభించిన ఫ్యామిలీ డాక్టర్ వంటి పథకాలు దేశంలోనే ఆదర్శంగా నిలిచాయన్నారు. రైతుల కోసం రైతు భరోసా కేంద్రాలు, పాఠశాలల ప్రగతికి 'నాడు-నేడు', అమ్మఒడి, విద్యార్థుల కోసం జగనన్న విద్యా దీవెన, వసతి దీవెన, బడిపిల్లలకు పోషకాహారం అందించేందుకు జగనన్న గోరుముద్ద, తదితర పథకాలతో పాటు యువతకు ఉపాధి అవకాశాలు మెరుగు పరిచే దిశగా ప్రత్యేక శిక్షణా కార్యక్రమాలు కూడా నిర్వహిస్తున్నట్లు వివరించారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

బ్రాహ్మణపల్లిలో నేతల కోలాహలం



మేకపాటి రాజమోహన్‌రెడ్డితో సమావేశమైన ఉదయగిరి నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ నేతలు

ఆత్మకూరురూరల్ (మర్రిపాడు): మర్రిపాడు మండలం బ్రాహ్మణపల్లిలోని మాజీ ఎంపీ మేకపాటి రాజమోహన్‌రెడ్డి నివాసంలో శనివారం ఉదయగిరి, ఆత్మకూరు నియోజకవర్గాల్లోని పార్టీ నాయకుల రాకతో కోలాహలం నెలకొంది. మాజీ ఎంపీ రాజమోహన్‌రెడ్డితో పాటు ఆత్మకూరు ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి కూడా బ్రాహ్మణపల్లిలోని తమ నివాసంలో మూడు రోజుల పాటు బస చేయనున్నట్లు సమాచారం అందుకున్న నేతలు తరలి వచ్చి మాజీ ఎంపీ మేకపాటి రాజమోహన్‌రెడ్డితో సమావేశమై వివిధ అంశాలపై చర్చించారు. ఉదయగిరి నియోజకవర్గంలో వైఎస్సార్‌సీపీ ఇన్‌చార్జిగా మీరు సూచించిన వ్యక్తులే నియమించేలా ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డికి విన్నవించాలని మేకపాటి రాజమోహన్‌రెడ్డిని కోరారు. ఆయా కార్యక్రమాల్లో ఉదయగిరి నియోజకవర్గానికి చెందిన సీనియర్ నాయకుడు కంబాల నారాయణరెడ్డి, కల్లూరు కృష్ణారెడ్డి, జూపల్లి రాజారావు, తిరుపతి రెడ్డి, భాస్కర్‌రెడ్డి, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు పాల్గొన్నారు.

చట్టాలపై అవగాహన పెంచుకోవాలి



విద్యార్థులకు చట్టాలపై అవగాహన కల్పిస్తున్న జడ్జి రాజేష్

ఆత్మకూరు: ఆత్మకూరు పట్టణంలోని గురుకుల బాలుర పాఠశాలలో సీనియర్ సివిల్ జడ్జి బీ రాజేష్ ఆధ్వర్యంలో శనివారం సాయంత్రం న్యాయవిజ్ఞాన సదస్సు నిర్వహించారు. జడ్జి రాజేష్ మాట్లాడుతూ విద్యార్థి దశ నుంచే చట్టాలపై అవగాహన పెంచుకోవాలని, నిజాయితీగా భావి జీవితాన్ని గడపాలని, రాజ్యాంగానికి ప్రతి ఒక్కరూ సమానమన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో చదువు రాని వారికి విద్యార్థులు ఖాళీ సమయంలో విద్యను నేర్పాలని సూచించారు. ఈ కార్యక్రమంలో హాస్టల్ వార్డెన్ చంద్రశేఖర్, సిబ్బంది ఉన్నారు.

ఉపాధి పనుల్లో భారీగా అవకతవకలు

- రూ.1,71,750 రికవరీకి ఆదేశాలు



ఉపాధిహామీ సామాజిక బహిరంగ సభ నిర్వహిస్తున్న దృశ్యం

సీతారామపురం: మండలంలో 2021–22 ఆర్థిక సంవత్సరానికి అన్ని శాఖల్లో కలిపి దాదాపు రూ.9 కోట్ల మేర నిధులతో ఉపాధి హామీ పథకం కింద పనులు చేపట్టగా భారీగా అక్రమాలు జరిగినట్లు సోషల్ ఆడిట్ బృందం నిర్ధారించింది. మండలంలోని 14 పంచాయతీల్లో ఆడిట్ బృంద సభ్యులు నిధులు, ఖర్చుల వివరాలు బహిరంగ సభలో వినిపించారు. రూ.1,71,750 పక్కదారిపట్టినట్లు నిర్ధారించిన అధికారులు సంబంధిత బాధ్యుల నుంచి రికవరీ చేయాలని ఆదేశాలు జారీ చేశారు. కందుకూరు ఏపీడీ సంజీవరావు ప్రొసీడింగ్ ఆఫీసరుగా ప్రజావేదికకు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో క్వాలిటీ కంట్రోల్ అధికారి వేణుగోపాల్, దామోదర్, ఆడిట్ బృంద సభ్యులు, స్థానిక ఉపాధి కార్యాలయ సిబ్బంది, పలు శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

పసుపు రైతులు రిజిస్ట్రేషన్ చేయించుకోవాలి

ఉదయగిరి: పసుపు పంట సాగు చేసిన ఉదయగిరి ప్రాంత రైతులు రైతుభరోసా కేంద్రంలో రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని జిల్లా మార్క్‌ఫెడ్ మేనేజరు పవన్‌కుమార్ తెలిపారు. ఆయన శనివారం స్థానిక వ్యవసాయశాఖ ఏడీఏ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఉదయగిరి సబ్‌డివిజన్ పరిధిలోని సీతారామపురం, ఉదయగిరి, వరికుంటపాడు, దుత్తలూరు మండలాల్లో 180 హెక్టార్లలో పసుపు పంట సాగు చేశారన్నారు. బహిరంగ మార్కెట్‌లో క్వింటా పసుపు ధర రూ.5,200 ఉండగా ప్రభుత్వం మద్దతు ధర క్వింటాకు రూ.6,850 ప్రకటించిందన్నారు. ఈ కార్యక్రమంలో ఏడీఏ బాలాజీనాయక్, ఏఓ వెంకటేశ్వర్లు, మార్క్‌ఫెడ్ సిబ్బంది వేణు పాల్గొన్నారు.

పనులు నాణ్యతగా చేయండి

- ఏపీడీ మోడీ శంకర్ నారాయణ
- రూ1,76,355 రికవరీకి ఆదేశాలు



ప్రజా వేదికలో మాట్లాడుతున్న అధికారులు

చేజర్ల: మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పనులను నాణ్యతగా చేయాలని ఏపీడీ ఆత్మకూరు క్లస్టర్ మోడి శంకర్‌నారాయణ అన్నారు. శనివారం చేజర్ల మండంలోని ఎంపీడీఓ కార్యాలయంలో ఉపాధి హామీ ప్రజావేదిక నిర్వహించారు. ఎన్ఆర్ఈజీఎస్ (నేషనల్ రూరల్ ఎంప్లాయ్‌మెంట్ గ్రాంట్ స్కీమ్) కింద 20-3-2023 నుంచి 31-03-2023 వరకు మొత్తం సుమారు రూ.5.26 కోట్లతో 26 పంచాయతీల్లో జరిగిన పనులకు సంబంధించి సామాజిక తనిఖీ బృందం విచారణలో అవకతకలు జరిగినట్లు గుర్తించారు. ఫీల్డ్ అసిస్టెంట్లు, టెక్నికల్ అసిస్టెంట్లు, బీఎఫ్‌టీలు అవకతవకలకు పాల్పడ్డారని తనిఖీలో తెలిందింది. వారి నుంచి రూ.1,76,355 రికవరీ చేయించాలని ఆయన ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ప్రొసిడింగ్ ఆఫీసర్ చిలకా శ్రీహరిరెడ్డి, డీవీఓ (డిస్ట్రిక్ట్ విజిలెన్స్ ఆఫీసర్) సురేష్‌బాబు, స్టేట్ రీసోర్స్ పర్సన్ రాజు, ఎంపీపీ బాలిరెడ్డి రమాదేవి, వైఎస్సార్‌సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి బి సుధాకర్ రెడ్డి, సొసైటీ అధ్యక్షుడు బి వీర రాఘవరెడ్డి ఉపాధి హామీ ఏపీఓ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

అవినీతి పరులపై చర్యలు తీసుకోండి

జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పనుల్లో అవకతవకలకు పాల్పడిన వారిపై చర్యలు తీసుకోవాలని బీజేపీ నాయకులు బత్తల కృష్ణయ్య, కుంకు బాలయ్య కోరారు. శనివారం ఎంపీడీఓ కార్యాలయంలో జరిగిన ప్రజావేదిక కార్యక్రమంలో జిల్లా అధికారి పి శ్రీహరిరెడ్డికి వినతి పత్రం ఇచ్చారు.

సోమశిల రోడ్డుకు మరమ్మతులు



మరమ్మతులు జరుగుతున్న రోడ్డు

సోమశిల: గుంతలు పడిన సోమశిల రోడ్డుకు ఆత్మకూరు ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి చొరవతో మరమ్మతులు చేపట్టారు. నడికుడి-ఏర్పేడు జాతీ య రహదారి నుంచి సోమశిల సమీపంలోని పడమటికంభంపాడు వరకు దాదాపు 4.5 కిలో మీట ర్లు గుంతలమయమై వాహన చోదకులు ఇబ్బందులు పడుతున్నారు. ఉప్పలపాడు నుంచి కమ్మవారిపల్లి, పడమటికంభంపాడు, సోమశిల మార్గంలో బస్సులు, ద్విచక్ర వాహనాల్లో, ఆటోల్లో వెళ్లా లంటే తీవ్ర అవస్థలు పడుతున్నారు. ఈ మేరకు జెడ్పీటీసీ సభ్యుడే రాపూరు వెంకటసుబ్బారెడ్డి, స్థానిక నాయకులు ఎమ్మెల్యే మేకపాటి దృష్టికి తీసుకురావడంతో మరమ్మతులు చేపట్టారు.

ఇంటింటా జగన్ నినాదం



ఇంటి గోడలకు స్టిక్కర్లు అంటిస్తున్న మాజీ ఎంపీపీ, జెడ్పీటీసీ

ఉదయగిరి: మండలంలోని అప్పసముద్రంలో శనివారం మాజీ ఎంపీపీ చేజర్ల సుబ్బారెడ్డి, జెడ్పీటీసీ మోది రామాంజనేయులు ఆధ్వర్యంలో జగనన్నే మా భవిష్యత్తు, మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ వాకా సుబ్బారెడ్డి, ఎంపీటీసీ ఉప్పుటూరి హరి, నాయకులు చేజర్ల సుధాకర్‌రెడ్డి పాల్గొన్నారు.

బూదవాడలో..

ఆత్మకూరురూరల్(మర్రిపాడు): మర్రిపాడు మండలం బూదవాడ పంచాయతీ బెడుసుపల్లిలో సచివాలయం కన్వీనర్ ముట్టుకుంద సిద్దారెడ్డి ఆధ్వర్యంలో శనివారం మా నమ్మకం నువ్వే జగనన్న, జగనన్నే మా భవిష్యత్ కార్యక్రమాలను శనివారం నిర్వహించారు. మాజీ సర్పంచ్ ముట్టుకుంద లక్ష్మీరెడ్డి, గృహసారథులు ఉమాదేవి, నరసింహులు, వలంటీర్లు, వైఎస్సార్‌సీపీ నాయకులు పాల్గొన్నారు.

వార్డుల్లో జగనన్నే మా భవిష్యత్తు

ఆత్మకూరు: ఆత్మకూరు మున్సిపాలిటీలో పలు వార్డుల్లో పార్టీ నాయకులు జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమాన్ని నిర్వహించారు. శనివారం 10వ వార్డు పరిధిలో కౌన్సిలర్ తుమ్మల త్రివేణి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షుడు అల్లారెడ్డి ఆనంద్‌రెడ్డి, జేసీఎస్ కన్వీనర్ డాక్టర్ సిహెచ్ ఆదిశేషయ్య, కౌన్సిలర్ పెంచలయ్య, నోటి వినయ్ కుమార్‌రెడ్డి పాల్గొన్నారు.

మా నమ్మకం నువ్వే జగన్

చేజర్ల: మండలంలోని నాగులవెలటూరు సచివాలయ పరిధిలో మానమ్మకం నువ్వే జగన్ కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు.మండల జేసీఎస్ కన్వీనర్ పూనూరు బాలగంగాధర్‌రెడ్డి, నాయకులు ఓబయ్యానాయుడు, రవీంద్రనాయుడు, వెంకటరామానాయుడు, సచివాలయ కన్వీనర్ మురళీకృష్ణ యాదవ్,అంకయ్య ముదిరాజ్, గృహసారథులు పాల్గొన్నారు.

సంక్షేమం, అభివృద్ధే లక్ష్యం

అల్లూరు: ప్రజా సంక్షేమం, అభివృద్ధికి ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి పెద్దపీట వేస్తున్నారని నార్త్ ఆములూరు సర్పంచ్ షేక్ కరిముల్లాషా ఖాదర్ అన్నారు. శనివారం నార్త్ ఆములూరు పంచాయతీలో జగనన్నే మా భవిష్యత్తు, మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాయకులు పాడేటి డేవిడ్, ఇంద్రసేన తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలల్లో విద్యాశాఖ జేడీ తనిఖీ

చేజర్ల: మండలంలోని ఎంపీయూపీఎస్ కొలపనాయుడుపల్లి పాఠశాలను విద్యాశాఖ రాష్ట్ర జాయింట్ డైరెక్టర్ (ప్లానింగ్) సిహెచ్ వాసుదేవరావు శనివారం తనిఖీ చేశారు. జగనన్న విద్యా కానుక నాలుగో విడతలో భాగంగా షూ (బూట్లు) కొలతలను పరిశీలించారు. గతంలో ఆన్‌లైన్‌లో నమోదు చేసుకొన్న కొలతలు, ఒరిజినల్ కొలతల తేడాలను గమనించారు. పాఠశాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని కోరారు. మధ్యాహ్న భోజనం రుచి చూశారు. ఈ కార్యక్రమంలో ఏపీఓ ప్రసాద్, స్కూల్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మట్టి నమూనాల సేకరణపై శిక్షణ



కావలి: కావలి సబ్‌డివిజన్ పరిధిలోని గ్రామ వ్యవసాయ సహాయకులకు మట్టి నమూనాల సేకరణపై శనివారం శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. వ్యవసాయశాఖ కావలి ఏడీఏ కన్నయ్య ఆధ్వర్యంలో మట్టినమూనాల సేకరణ, తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. పొలంగట్ల నుంచి ఆరు అడుగుల లోపల, చెట్ల నీడ పడే చోట, పశువులు ఎరువులు వేసిన చోట మట్టి నమూనాలు సేకరించకూడదని సూచించారు. మట్టి పరీక్షల ఆధారంగానే ఎరువుల వినియోగాన్ని నిర్ధారించవచ్చని తెలిపారు. వ్యవసాయ శాఖాధికారిణి లలిత మాట్లాడుతూ సమస్యాత్మక నేలలైన ఆమ్ల, క్షార నేలలను గుర్తించి జిప్సం, సున్నం వేసే పద్ధతులపై అవగాహన కలిగించారు.

రైతులకు బిందు, తుంపర్ల సేద్యం పరికరాలు



ఉదయగిరి: ప్రతి రైతుకు బిందు, తుంపర్ల పరికరాలు అందిస్తామని ఏపీ ఎంఐపీ జిల్లా సమన్వయకర్త ఎం.నరేష్ అన్నారు. ఆయన శనివారం ఉదయగిరి, దుత్తలూరు, సీతారామపురం మండలాల్లో సబ్సిడీపై బిందు, తుంపర్ల సేద్య పరికరాలు పొందిన రైతుల తోటలను క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ జిల్లాలో 2022–23 ఆర్థిక సంవత్సరానికి 3436.67 హెక్టార్లలో రైతులు బిందు, తుంపర్ల సేద్య పరికరాల కోసం దరఖాస్తు చేసుకున్నారన్నారు. ఇప్పటివరకు 2619 హెక్టార్లలో రైతులకు పరికరాలు అందించడం జరిగిందన్నారు. మిగిలిన వారికి ఈ నెలాఖరులోపు అందిస్తానన్నారు. అవసరమైన రైతులు రైతుభరోసా కేంద్రాల్లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

సత్ఫలితాలిస్తున్న సంక్షేమ ఫలాలు



గండ్లవేడు గిరిజనకాలనీలో మహిళలతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి

- ఆత్మకూరు ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి

ఆత్మకూరురూరల్: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు సత్ఫలితాలను ఇస్తున్నాయని ఆత్మకూరు ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి అన్నారు. మండలంలోని బొటికర్లపాడు, గండ్లవేడు, వెన్నవాడ, గ్రామాల్లో శనివారం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని ఎమ్మెల్యే నిర్వహించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ సంక్షేమ పథకాలు పేద ప్రజలకు నేరుగా అందాయని, తద్వారా వారు ఆర్థికంగా బలోపేతం అయ్యారన్నారు. ప్రతి కుటుంబం సంక్షేమ పథకాల ఫలాల లబ్ధి పొందుతున్న వారంతా తమ సంతోషాన్ని, ప్రభుత్వ పనితీరుపై తమ ఆమోదాన్ని బాహాటంగా తెలియజేస్తున్నారన్నారు. బొటికర్లపాడులో జగనన్నకు జై అంటూ నినాదాలు చేశారు. బొటికర్లపాడు, గండ్లవేడు, వెన్నవాడ ఎస్సీ, ఎస్టీ, బీసీ కాలనీల్లో మౌలిక సదుపాయాలకు సంబంధించి రోడ్లు, మురుగు కాలువలు తదితర సమస్యలపై అడిగిన సమస్యలను రికార్డుల్లో నమోదు చేసి ప్రాధాన్య క్రమంలో పరిష్కరించాలని ఆదేశించారు. ప్రజల నుంచి వచ్చిన వినతులకు సంబంధించి నివేదికలు తయారు చేసి ఆయా సమస్యల పరిష్కారానికి ప్రణాళికాబద్ధంగా చర్యలు తీసుకుంటామన్నారు. గండ్లవేడు బీసీకాలనీలో వలంటీరుగా విధులు నిర్వహిస్తున్న వెంకయ్య నెలలు తరబడి తమకు అందుబాటులో ఉండడం లేదని అనధికారికంగా పనిచేస్తున్న వేణు తమ సమస్యలపై స్పందించడంలేదని స్థానికులు ఎమ్మెల్యేకు ఫిర్యాదు చేయడంతో సత్వరం సమస్య పరిష్కరించాలని ఎంపీపీ కేతా వేణుగోపాల్‌రెడ్డి, ఎంపీడీఓ శ్రీనివాసులను ఆదేశించారు. బీసీకాలనీలో తల్లిదండ్రులను కోల్పోయిన నాయబ్‌రసూల్ వివరాలు నమోదు చేసుకుని ప్రభుత్వ పరంగా అందించాల్సిన ప్రోత్సాహకాలను సమకూర్చాలని ఎమ్మెల్యే ఆదేశించారు. గండ్లవేడు గిరిజనకాలనీలో మహిళలతో మాట్లాడిన ఎమ్మెల్యే ప్రభుత్వ పథకాలు తమకు సక్రమంగా అందాయని, రోడ్లు, మురికి కాలువలు, అర్హులైన వారికి పక్కా ఇళ్లు నిర్మించాలని కోరగా ప్రాధాన్యతా క్రమంలో పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట ఎంపీపీ కేతా వేణుగోపాల్‌రెడ్డి, మండల జేసీఎస్ కన్వీనర్ వల్లభనేని రాజేంద్ర, ఎంపీడీఓ శ్రీనివాసులు, ట్రాన్స్‌కో, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈలు వెంకటేశ్వర్లు, నయోమి, ఈఓపీఆర్డీ ఉషారాణి, ఏపీఓ వెంకాయమ్మ, సర్పంచ్‌లు మాముడూరు నరసింహులు, బొలిగర్ల వెంకటేశ్వర్లు, జగన్నాథం లక్ష్మమ్మ, ఎంపీటీసీ సభ్యురాలు కంభంశెట్టి ప్రమీల, వైఎస్సార్‌సీపీ నాయకులు పెమ్మసాని శ్రీనివాసులునాయుడు, కొల్లి దొరస్వామినాయుడు, దాడి శ్రీనివాసులునాయుడు, రేవూరు విజయ నరసింహారెడ్డి, దిశించర్ల ప్రసాద్, జగన్నాథం ప్రసాద్, కోటంరెడ్డి పుల్లారెడ్డి, సుబ్బారెడ్డి, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, గృహసారథులు, వలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీలో టీడీపీ కార్యకర్తలు చేరిక



ఎమ్మెల్యే విక్రమ్‌రెడ్డి సమక్షంలో వైఎస్సార్‌సీపీలో చేరిన బొటికర్లపాడు టీడీపీ కార్యకర్తలు

మండలంలోని బొటికర్లపాడు గ్రామానికి చెందిన టీడీపీ కార్యకర్తలు పులివర్తి కార్తీక్, ఆరెళ్ల బాలసుబ్రహ్మణ్యం ఆధ్వర్యంలో పలువురు యువకులు శనివారం ఆత్మకూరు ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి సమక్షంలో వైఎస్సార్‌సీపీలో చేరారు. పార్టీ కండువాలు కప్పి యువకులను ఎమ్మెల్యే విక్రమ్‌రెడ్డి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో మండల జేసీఎస్ కన్వీనర్ వల్లభనేని రాజేంద్ర, నాయబ్, దిశించర్ల ప్రసాద్, జగన్నాథం ప్రసాద్, రేవూరు విజయ నరసింహారెడ్డి పాల్గొన్నారు.

మొక్కలు నాటి సంరక్షించాలి

- ఘనంగా జగనన్న పచ్చతోరణం



మొక్కలు నాటుతున్న ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి

ఆత్మకూరు: ప్రతి ఒక్కరూ బాధ్యతగా తమ ఖాళీ స్థలాల్లో మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని పచ్చదనంతోనే వాతావరణ సమతుల్యత బాగుంటుందని వర్షాలు సక్రమంగా కురుస్తాయని ఆత్మకూరు ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి అన్నారు. పట్టణంలోని జలవనరులశాఖ కార్యాలయ ఆవరణలో శనివారం ఆశాఖ ఈఈ ఆర్. వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో జగనన్న పచ్చతోరణం నిర్వహించారు. ఎమ్మెల్యే విక్రమ్‌రెడ్డితో పాటు పలువురు నాయకులు, అధికారులు సుమారు 200 మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అధికారులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు మొక్కలు నాటి బాధ్యతగా వాటిని సంరక్షించాలని పిలుపునిచ్చారు. గ్రామాల్లో చెరువు గట్లు కుంటలు వద్ద మొక్కలు నాటి సంరక్షించేలా ప్రణాళిక రూపొందిస్తున్నట్లు ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ ఎస్ఈ కృష్ణమోహన్, డీఎస్పీ కోటారెడ్డి, విద్యుత్‌శాఖ డీఈ జనార్దన్, పలువురు ఇంజినీర్లు, జెడ్పీటీసీ రాపూరు వెంకట సుబ్బారెడ్డి, పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి మాముడూరు సుధాకర్ రెడ్డి, పూనూరు గంగాధర్ రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ షేక్ సర్దార్ వైఎస్సార్‌సీపీ నాయకులు అల్లారెడ్డి ఆనంద్‌రెడ్డి, డాక్టర్ సీహెచ్ ఆదిశేషయ్య, నాగలపాటి ప్రతాప్‌రెడ్డి, ఐవీ రమణారెడ్డి, నోటి వినయ్‌కుమార్‌రెడ్డి, జమీర్, కలాం, పలువురు కౌన్సిలర్లు పాల్గొన్నారు.

బాధ్యతగా రీసర్వే నిర్వహించండి

- తహసీల్దారు, సర్వేయర్లతో ఆర్డీఓ ఆదేశాలు



ఆత్మకూరు: ఆత్మకూరు డివిజన్ పరిధిలోని న్ని మండలాల్లో హౌసింగ్, వ్యవసాయ భూముల రీసర్వేను బాధ్యతగా నిర్వహించాలని ఆర్డీఓ సాధు కరుణకుమారి అన్నారు. ఆత్మకూరు డివిజన్‌లోని పలు మండలాలు నుడా పరిధిలోకి రావడంతో ఆ ప్రాంతంలో నూతన ఇళ్లను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిధులతో నిర్మించనున్నట్లు ఇందు కోసం హౌసింగ్ సర్వే సక్రమంగా చేయాలన్నారు. శతాబ్దకాలం అనంతరం భూ సర్వే నిర్వహిస్తున్నట్లు రైతుల భూ సమస్యలు పరిష్కరించేందుకు నిర్వహించే ఈ సర్వేను జాగ్రత్తగా చేయాలని ఆమె ఆదేశించారు. ఇప్పటికే కొన్ని మండలాల్లో మోడల్ గ్రామాలను ఎంపిక చేసి భూ రీసర్వే చివరి దశలో ఉందన్నారు. ఎలాంటి అనుమానాలు ఎదురైనా ఉన్నతాధికారుల దృష్టికి తీసుకురావాలని సర్వేయర్లను ఆదేశించారు. 8వ విడత భూ పంపిణీకి కలెక్టర్‌కు త్వరలోనే నివేదిక ఇవ్వాల్సి ఉందన్నారు. ఇప్పటికే గుర్తించిన ప్రభుత్వ భూముల వివరాలు అందజేయాలన్నారు. ఏఓ మధుసూదన్‌రావు, వివిధ మండలాల తహసీల్దార్లు పాల్గొన్నారు.